క్లుప్తంగా

'పెన్షన్‌లు ఇవ్వని ప్రభుత్వం'

నారాయణపేట టౌన్ : పెన్షన్‌దారులకు జనవరి 9 దాటిన ప్రభుత్వం ఇంకా పెన్షన్‌లు ఇవ్వలేదని, ఉద్యోగులకు జీతాలూ ఇవ్వడం లేదని టీడీపీ నియోజకవర్గ పైన్ మాస్ కమిటీ సభ్యులు వినయ్‌కుమార్, భాస్కర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ప్రసాద్ ఆరోపించారు. సోమవారం విలేకరులతో గత ప్రభుత్వాలు 1వ తేదీకే జీతాలు, పెన్షన్‌లు అందించేవన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత ఇబ్బందులు పడాల్సి వచ్చిందన్నారు. ఇలాంటి ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదని విమర్శించారు.

కట్టెల ట్రాక్టర్ బోల్తా



మాగనూర్: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా సమీపంలో సోమవారం టిప్పర్ ఢీకొని కట్టెల ట్రాక్టర్ బోల్తాపడింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మక్తల్ నుంచి కట్టెల లోడ్‌తో ట్రాక్టర్ ఉదయం 11 గంటల ప్రాంతంలో నల్లగట్టువైపుకు వెళ్తుండగా వెనుక నుంచి వస్తున్న టిప్పర్ ఓవర్‌టేక్ చేసే క్రమంలో కుడి వైపు కాకుండా , ఎడమవైపునకు వెళ్లి ఢీకొట్టిందని అన్నారు. ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదన్నారు. నియంత్రికలు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

సీసీ పనులు ప్రారంభం



మద్దూరు: మండల కేంద్రంలోని కేకే కాలనీలో మండల పరిషత్‌కు మంజూరైన 15 ఆర్థిక సంఘం నిధుల నుంచి చేపట్టిన సీసీ రోడ్డు పనులను సోమవారం జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి, ఎంపీపీ విజయలక్ష్మిలు సోమవారం ప్రారంభించారు. పీఆర్ ఏఈ ఆంజనేయరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శివరాజ్ పాల్గొన్నారు.

ఊట్కూరు: మండలంలోని మల్లేపల్లి గ్రామంలో సోమవారం సర్పంచ్ మాణిక్యమ్మ హైమాక్స్ బల్బులు ప్రారంభించారు. గ్రామంలోని ప్రధాన కూడళ్లలో ఏర్పాటుచేశారు. కతలప్ప, మల్లేశ్, వెంకటప్ప పాల్గొన్నారు.

యాప్‌ను రద్దు చేయాలి

నారాయణపేట టౌన్ : అంగన్‌వాడీ కేంద్రాలలో లబ్ధిదారుల సమాచారాన్ని ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో ప్రభుత్వానికి నివేదించడంలో పని భారం పెరుగుతుందని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, సీఐటీయూ జిల్లా కన్వీనర్ బాల్‌రాం ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి వేణుగోపాల్‌కు వినతి పత్రం అందించారు. యాప్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

అభినందనలు



ఊట్కూరు: మండలంలోని చిన్నపొర్ల పాఠశాలలో సాంఘీకశాస్త్ర ఫోరం గాంధీ ఫ్యామిలీ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సోమవారం ప్రజాప్రతినిధులు, అధికారులు అభినందించారు. సర్పంచ్ రవీందర్ రెడ్డి, ఎంఈఓ వెంకటయ్య ఉన్నారు.

ధన్వాడ: జాతీయ స్థాయిలో కాంస్య పతకం సాధించిన క్రీడాకారిణి బాలమణిని సోమవారం డీసీడీఓ పద్మనళిని అభినందించారు. ప్రిన్సిపల్ గంగమ్మ, కోచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



దామరగిద్ద: సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభ పరీక్షల్లో దామరగిద్దకు చెందిన విద్యార్థి ప్రతిభచాటింది. పాఠశాల హెచ్‌ఎం జ్యోతి, ఉపాధ్యాయుడు లక్ష్మణ్ అభినందించారు.

గోడౌన్‌లో అగ్నిప్రమాదం

మక్తల్: పట్టణంలోని ప్లాస్టిక్ గోడౌన్‌లో సోమవారం అగ్నిప్రమాదం జరిగింది. వివరాలు ఇలావున్నాయి. మక్తల్‌కు చెందిన రవిట్రేడర్స్ గోడౌన్‌లో ప్లాస్టిక్ గ్లాసులు, ప్లేట్లు, సామగ్రి నిల్వ ఉంచగా అందులో పనిచేసే ఓ మైనర్ వస్తువులను తీసుకురావడానికి వెళ్లాడు. ఈ క్రమంలో చీకటిగా ఉండడంతో అగ్గిపుల్లను వెలిగించగా అనుకోకుండా కిందపడేయడంతో మంటలు అంటుకున్నట్లు సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యింది. మూసిన షట్టర్ నుంచి పొగలు రావడంతో విషయం తెలిసింది. తెరిచేలోపే దాదాపు రూ.20 వేల విలువ గల ప్లాస్టిక్ వస్తువులు మంటల్లో కాలిపోయాయి.



ప్రయాణం నరకప్రాయం

- గుంతలమయంగా రహదారులు
- నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోని అధికారులు
- అవస్థలు పడుతున్న వాహనదారులు





హిందూపూర్,నల్లగట్టు రోడ్డు పరిస్థితి ఇలా..

కృష్ణా: మండలంలోని ఆయాగ్రామాలకు వెళ్లే రహదారులు ఎక్కడికక్కడ అధ్వానంగా మారాయి. దీంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. ఆయా రోడ్లపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. మండలంలోని హిందూపూర్ నుంచి నల్లగట్టు మధ్య ఉన్న రహదారి పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. ఈ పంచాయతీరాజ్ రోడ్డుపై ప్రయాణించాలంటే తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ వెళ్లాల్సి వస్తోందని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. ప్రతిరోజు ఈ రోడ్డుపై వెళ్తున్న వాహనాల రద్దీ, పెద్దవాహనాల వల్ల బీటీ రోడ్డు కాస్తా మట్టిరోడ్డుగా మారిపోయింది. ఓవర్ లోడ్‌తో వాహనాలు వెళ్లడం వల్లే రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నదని గ్రామస్తులు అంటున్నారు. నల్లగట్టు ప్రాంతంలోని స్టోన్ క్రషర్‌ల నుంచి మెటల్‌ను తీసుకెళ్లే టిప్పర్లు ఓవర్‌లోడ్‌తో వెళ్తుండడంతో పాటూ రోడ్డు పక్కన ఉన్న ఇటుకల బట్టీలకు వచ్చే బూడిద లారీలు కూడా అత్యధిక బరువు ఉండడం వల్లే సమస్య వచ్చిందని వాపోతున్నారు. రాత్రి సమయంలో రోడ్డుపై ఏర్పడ్డ గుంతలు సరిగా కనిపించక పోవడం మూలంగా ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని చెబుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మత్తులు చేయించి ప్రమాదాలను నియంత్రించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

మరమ్మతులు చేయండి

నల్లగట్టు నుంచి హిందుపూర్ గ్రామానికి మధ్యన ఉన్న 5 కిలోమీటర్ల పంచాయతీరాజ్ బీటీ రోడ్డు పూర్తిగా దెబ్బతిని గుంతలమయంగా మారింది. దీంతో ప్రత్యామ్నాయంగా 10 కిలోమీటర్లు దూరమైనా టైరోడ్డుపై నుంచి మాగనూర్‌కు వెళ్తున్నాం. రోడ్డుపై ఏర్పడ్డ గుంతలు భారీగా ఉన్నాయి. విషయంపై పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా రోడ్డుకు మరమ్మతులు చేయించాలి. – శ్రీకాంత్, హిందూపూర్

అర్హులకే 'దళితబంధు' ఇవ్వాలి



మాట్లాడుతున్న శ్రీనివాస్

నారాయణపేట టౌన్ : అర్హులకే దళితబంధు ఇవ్వాలని బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొదిగెలి శ్రీనివాస్ అన్నారు. ఎవరూ అర్హులు ఎవరో ప్రజాప్రతినిధులకు, ఎమ్మెల్యేకు తెలియదా అని ప్రశ్నించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ధన్వాడ మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన కుటుంబాలతో మాట్లాడారు. దళితబంధు అర్హులకు కాకుండా అధికార పార్టీ కార్యకర్తలకు ఇస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా లబ్ధిదారుల నుంచి కమిషన్లు వసూలు చేస్తున్నారని అన్నారు. కార్యాలయ ఏఓ నర్సింగ్‌రావుకు వినతి పత్రం అందించారు. నాయకులు బాల్‌రాజ్, కడపరాయుడు, కృష్ణయ్య పాల్గొన్నారు.

ధన్వాడ: తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు షేక్ ఫాతిమా చిత్రపటానికి సోమవారం బీఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళి అర్పించారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీనివాస్ మండల అధ్యక్షుడు రవియాదవ్, మైనారిటీ కన్వీనర్ సయ్యద్ మహమ్మద్ తదితరులు ఉన్నారు.

మాగనూర్: బహుజన్ సమాజ్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంను సోమవారం మండల కన్వీనర్ సగరం రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏనుగు గుర్తుకు ఓటు వేసి బహుజన సమాజ్ పార్టీని అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో అసెంబ్లీ ఇన్‌చార్జ్ పాల వెంకటయ్య, బీఎస్పీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ బండారి చంద్రశేఖర్, నాయకులు పాల్గొన్నారు.

పాఠశాల సమస్యలు పరిష్కరిస్తాం



సమస్యలపై చర్చిస్తున్న వర్కటం జగన్నాథ్ రెడ్డి

మరికల్: మండలంలోని చిత్తనూర్ ప్రాథమిక పాఠశాలలో నెలకొన్న ప్రధాన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని వీజేఆర్ ఫౌండేషన్ అధినేత, బీఆర్ఎస్ నాయకుడు వర్కటం జగన్నాథ్ రెడ్డి అన్నారు. సోమవారం పాఠశాలను సందర్శించిన ఆయన పాఠశాలలో నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు. శిథిలావస్థకు చేరిన స్లాబ్‌కు మరమ్మతలు, టాయ్‌లెట్స్ నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు పనులతో పాటు విద్యార్థుల సౌకర్యార్థం స్మార్ట్ టీవీ అందజేస్తామన్నారు. దీంతోపాటు ఉన్నత చదువుల నిమిత్తం మరికల్‌కు వెళ్లే విద్యార్థుల కోసం నారాయణపేట డిపో మేనేజర్‌తో మాట్లాడి బస్సు ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

పాఠశాలలను సందర్శించిన అధికారులు



మోమినాపూర్‌లో విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ విజయలక్ష్మి

మద్దూరు: మండలంలోని వివిధ పాఠశాలలను సోమవారం ఎంపీడీఓ విజయలక్ష్మి, ఎంఈఓ గోపాల్‌నాయక్‌లు సందర్శించారు. పీఎంశ్రీ కి ఎంపిక కావడంతో అప్లికేషన్లను పరిశీలించారు. మన ఊరు– మన బడి పనులను పరిశీలించారు. కార్యదర్శులు, సర్పంచ్‌లు, పాల్గొన్నారు.

ఊట్కూరు: మన ఊరు–మనబడి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపీడీఓ కాళప్ప అన్నారు. ఊట్కూరులోని జీపీఎస్ పాఠశాలను సోమవారం ఆయన తనిఖీ చేశారు. పధానోపాధ్యాయులు శ్రీవిద్య, అస్మత్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నేత్ర పరీక్షలు

కోస్గి: జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ, లయన్స్ క్లబ్ కోస్గి శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం సోమవారం నిర్వహించారు. స్థానిక ప్రభుత్వాస్పత్రి ఆవరణలో నిర్వహించిన ఈ శిబిరంలో నేత్ర వైద్యులు భాస్కర్ గౌడ్ మొత్తం 50 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 25 మందికి కంటిలో శుక్లాలు గుర్తించారు. వారికి ఉచితంగా ఆపరేషన్లు చేస్తామన్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బెజ్జ వెంకట్రాములు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ సేవలు మరువలేం

కోస్గి: ఉమ్మడి రాష్ట్రంలో మొట్టమొదటి కాంగ్రెసేతర ప్రభుత్వం ఏర్పాటు చేసి దేశ చరిత్రలో నిలిచిన దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు సేవలు మరువలేమని టీడీపీ నాయకులు అన్నారు. ఆయన పదవి చేపట్టి 40 సంవత్సరాలు గడిచిన నేపథ్యంలో సంబురాలు నిర్వహించారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి డీకే రాములు, పట్టణ అధ్యక్షుడు కుమ్మరి అంజిలయ్య, నాయకులు అచ్యుతారెడ్డి, శ్రీకాంత్, సురేష్, గౌస్ పాల్గొన్నారు.

క్యాలెండర్లు ఆవిష్కరించిన నాయకులు

మాగనూర్: టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఐదవ మహాసభల గోడపత్రికతో పాటు నూతన సంవత్సరం క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల మాగనూర్ ఆవరణలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటస్వామి మాట్లాడుతూ..317 జీఓతో నష్టపోయిన ప్రతి ఉపాధ్యాయుడికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గౌరవ అధ్యక్షుడు శివరాజ్, మండల అధ్యక్షుడు వెంకటేష్, ప్రధానకార్యదర్శి రాము, ప్రధానోపాధ్యాయులు నర్సిములు, రాంమ్మోహన్, జమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో

మద్దూరు: కొత్లపల్లి మండలంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో సోమవారం పీఆర్‌టీయూ–టీఎస్ జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి, ఆ సంఘం నాయకులు నూతన సంవత్సర క్యాలెండర్‌ను అవిష్కరించారు. కొత్లపల్లి డీటీ కిరణ్‌కుమార్, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, బిచ్చయ్య, సుధమాధురి, శ్రీనివాస్, రాములు, మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తపస్ ఆధ్వర్యంలో

కోస్గి: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం గుండుమాల్, కోస్గి మండల కేంద్రాల్లో వేర్వేరుగా ఆవిష్కరించారు. జీహెచ్‌ఎం వెంకట్రాముడు, ఎంఈఓ అంజలీదేవి, జిల్లా కార్యదర్శి నర్సిములు, మండల అధ్యక్ష, కార్యదర్శులు అంజిలయ్య, వెంకటేష్, నాయకులు రామకృష్ణారెడ్డి, వెంకట్రాములు, నర్సిములు, పాల్గొన్నారు.



గోడపత్రిక విడుదల చేస్తున్న నాయకులు

కాంగ్రెస్ ఆధ్వర్యంలో

మక్తల్: నూతన క్యాలెండర్‌ను మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు ప్రశాంత్‌కుమార్‌రెడ్డి తన చేతుల మీద ఆవిష్కరణ చేశారు. నాయకులు గొల్లపలి నారాయణ, కట్ట వెంకటేష్, మందుల నరేందర్, కృష్ణారెడ్డి, వివేకవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

మూత్రశాలల నిర్మాణానికి భూమిపూజ

మాగనూర్: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా ఎన్ఆర్‌జీఎస్ నిధుల ద్వారా రూ. 4 లక్షలతో నూతన మూత్రశాలల భవన నిర్మాణంకు గ్రామ సర్పంచ్ రాజు భూమిపూజ చేశారు. మన ఊరు మన బడితో ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి పనులు పరుగులు తీస్తున్నాయని అన్నారు. ప్రధానోపాధ్యాయులు శివరాజ్ పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన

ధన్వాడ: యంనోనిపల్లి గ్రామస్తులు సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. గ్రామంలోని సర్వే నం 89లో ప్రజలు దశబ్దాల నుంచి ఇళ్లు నిర్మించుకుని ఉంటున్నారని ఇతరులకు పట్టా చేయించడం సరికాదన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరహరి వ్యవసాయ భూమిగా నిర్ధారించి తహసీల్దార్ రిజిస్ట్రేషన్ ఎలా చేస్తారని ప్రశ్నించారు. గ్రామ కంఠంలో చేర్చాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. కాగా ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ అయిన వాటికి రిజిస్ట్రేషన్ చేస్తానని తహసీల్దార్ నాగలక్ష్మి వివరణ ఇచ్చారు.

అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరు

నారాయణపేట రూరల్ : ప్రగతిభవన్ ముట్టడికి బయలుదేరిన ఎస్ఎఫ్ఐ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. కార్యదర్శి నరహరి, కాశీ, రవికిరణ్, వెంకటేష్, శ్రీనివాస్ ఉన్నారు.

మాగనూర్: ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఛలో ప్రగతి భవన్ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ నాయకులు సోమవారం వెళ్తుడంగా పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యాక్షుడు చిన్న నర్సింహ మాట్లాడుతూ.. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను అపలేరని అన్నారు. నాయకులు సాయికేత్, రాఘవేంద్ర, నరేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మద్దూరు: ప్రగతిభవన్ ముట్టడికి తరలుతున్న డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మహ్మద్‌అలీ, కన్కప్ప, ఆంజనేయులు పోలీసులు ముందస్తుగా అరెస్ట్‌చేసి స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేసినట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు.

కన్నుల పండువగా బీరప్ప ఉత్సవాలు

మక్తల్: బీరప్ప దేవర ఉత్సవాలను సోమవారం జక్లేర్‌లో భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. ఇందులో భాగంగా మొదటిరోజు పట్టం కట్టడం, రెండోరోజు బండారు(పసుపు), మూడవరోజు మొక్కలు చెల్లించడం, నాల్గోరోజు ఎల్లమ్మ బండారు కార్యక్రమం ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ఐదేళ్లకు ఒకసారి జరిగే వేడుకులకు కర్ణాటక, మహరాష్ట్ర, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. సీఐ సీతయ్య, ఎస్ఐ పర్వతాలు ,ఆధ్వర్యంలో గట్టి పోలీసులు బందోబస్తు నిర్వహించారు. రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవరి మల్లప్ప, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నర్సింహగౌడ్, మాజీ ఎంపీపీ కొండయ్య, కాంగ్రెస్ నాయకుడు ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ బాల్‌రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



బండారు చల్లుకున్న భక్తులు

మక్తల్ అభివృద్ధే ధ్యేయం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

మక్తల్: మక్తల్ అభివృద్ధే ధ్యేయమని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. పట్టణంలో సోమవారం లా బోర్డును ప్రారంభించారు. రహదారి వెంట మొక్కలు నాటారు. చైర్‌పర్సన్ పావనీ, కౌన్సిలర్లు మొగులప్ప, రాములు ,కౌసల్య, శంకరమ్మ, చీరాల సత్యనారాయణ, కమిషనర్ మల్లికార్జున్ , ఏఈ నాగశివ మల్లికార్జున్, రాంలింగం, ఈశ్వర్, నేతాజీరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గుట్టలయ్య ఉర్సు

నర్వ: మండలంలోని పెద్దకడ్మూర్‌లో గుట్టలయ్య, మైబుస్వామిల ఉర్సులు ఘనంగా జరిగాయి. మొక్కుబడి ఉన్నవారు మేకలను, గొర్రెలను నైవేద్యంగా సమర్పించుకున్నారు. గ్రామంలో ఉర్సు సందర్భంగా తినుబండారాలు, బొమ్మల దుకాణాలు వెలియడంతో సందడి నెలకొంది.

నేడు సర్వసభ్య సమావేశం

దామరగిద్ద: మండల కేంద్రంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శశికళ తెలిపారు. అధికారులు ప్రగతి నివేదికలతో హాజరై సభ్యుల అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలన్నారు.

మండల కమిటీ ఎన్నిక

మాగనూర్: విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంఘం మండల కమిటీని సోమవారం మండల కేంద్రంలోని కాళికాదేవి ఆలయం ఆవరణలో ఏకగ్రీవంగా ఎనుకున్నారు. అధ్యక్షుడుగా మోనేష్ ఆచారీ, గౌరవఅధ్యక్షులుగా క్రిష్ణయ్య ఆచారీ, ప్రధాన కార్యదర్శిగా కాళప్ప , ఉపాధ్యక్షులుగా రాఘవేంద్ర, గోపాల్, కోశాధికారిగా దేవేంద్రప్ప, కార్యదర్శులుగా బ్రహ్మనందం, విజయ్, కార్యవర్గ సభ్యులుగా శ్రీధరాచారి, ఆనంద్, బాలక్రిష్ణయ్య, శంకరప్ప, వెంకటేష్, చంద్రశేఖర్, రాము, శేఖర్, మోనప్ప, రాజు, రాధాకృష్ణ, బన్నప్ప, అంబ్రణ్ణ, మోనప్పలు ఎన్నికయ్యారు.

ప్రతిభ చాటిన విద్యార్థులు



గీతాలను ఆలపిస్తున్న పేట విద్యార్థులు

నారాయణపేట టౌన్ : హైదరాబాద్ శిల్పారామం కళా సాంస్కృతిక వేదిక పై సోమవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి యువజనోత్సవంలో భాగంగా నారాయణపేట జిల్లాకు చెందిన జవహర్ బాలల కేంద్ర, ప్రభుత్వ బాలికల ఉన్నత తదితర పాఠశాలల విద్యార్థులు పాల్గొని ప్రతిభచాటారు. బృంద గీతాల పోటీలో పట్టణానికి చెందిన హంసవాహిని ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపగాబాల కేంద్రం సూపరింటెండెంట్ మహిపాల్‌రెడ్డి, వసంత్, పీఈటీలు పర్వీన్ బేగం, బసంత్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

కరాటేలో..

మక్తల్: గద్వాల్ జిల్లాలో నిర్వహించిన కరాటే పోటీల్లో మక్తల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. విద్యార్థులను పలువురు అభినందించారు. హెచ్‌ఎం శ్వేతరెడ్డి, సలాబిన్ ఉమర్ పాల్గొన్నారు.

రెగ్యులర్ డాక్టర్‌ను కొనసాగించండి

మరికల్: మండల పీహెచ్‌సీకి దేవరకద్ర నుంచి బదిలీపై వచ్చిన డాక్టర్ రాఘవేందర్‌రెడ్డిని మరికల్‌లోనే కొనసాగించాలని యువక మండలి అధ్యక్షులు రవికిరణ్ సోమవారం డీఎంహెచ్‌ఓ రామ్మోహన్‌రావుకు వినతి పత్రానిచ్చారు. మరికల్ ఆస్పత్రికి వచ్చిన రెగ్యులర్ డాక్టర్‌ను మాగనూర్ ఆస్పత్రికి డిప్యూటేషన్‌పై పంపించడం సమంజసం కాదన్నారు. జాతీయ రహదారిపై ఉన్న మరికల్ పీహెచ్‌సీకి నిత్యం వందల సంఖ్యలో ఓపీ రోగులు వస్తుంటారని, అలాగే అధిక శాతం రోడ్డు ప్రమాదాలు కూడా జరుగుతుండటం వల్ల ఇక్కడ 24 గంటల పాటు డాక్టర్ అత్యవసరమన్నారు. ఈ విషయంపై ఆలోచన చేసి వెంటనే డాక్టర్‌ను నియమించాలని లేనిచో ఆందోళన కార్యక్రమాలను చేపడుతామన్నారు.

అడ్మిషన్ల గడువు పెంపు

కోస్గి: తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా దూరవిద్యా విధానంలో 10వ తరగతి, ఇంటర్‌లో చేరేందుకు మరోమారు అడ్మిషన్ల గడువు పెంచుతూ ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఈ మేరకు హకీంపేట జెడ్పీ ఉన్నత పాఠశాల అధ్యయన కేంద్ర ఇన్‌చార్జ్ కోఆర్డినేటర్ శ్రీలత ఓ ప్రకటనలో వివరాలు తెలిపారు. ఈ నెల 9 నుంచి 13వ తేది వరకు ఆసక్తి ఉన్న అర్హులైన విద్యార్థిని, విద్యార్థులు పెంచిన ప్రవేశాల గడువు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు అధ్యయన కేంద్రంలో సంప్రదించాలన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి



బహుమతులు అందుకుంటున్న విజేతలు

నారాయణపేట రూరల్ : మండలంలోని అప్పిరెడ్డి పల్లి గ్రామంలో నిర్వహిస్తున్న లెజెండ్ క్రికెట్ టోర్నమెంట్ సోమవారం ముగిసింది. బీఆర్ఎస్ నాయకులు సుభాన్‌రెడ్డి, విశ్వనాథ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. విజేతగా నిలిచిన దామరగిద్ద క్రీడాకారులను అభినందించారు. సాయిలు, నర్సింహారెడ్డి, మాణిక్యప్ప, హన్మంతు, బాలప్ప, బాలవర్ధన్, అనిల్, కిష్టప్ప, భరత్ పాల్గొన్నారు.

నారాయణపేట రూరల్ : మండలంలోని కోటకొండ గ్రామంలో సోమవారం మండల స్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఎంపీటీసీ కెంచె అనసూయ, పంచాయతీ కార్యదర్శి చాణిక్యరెడ్డి, రాంచందర్, శ్రీకాంత్, కనకప్ప, రామాంజనేయులు, శ్రీనివాస్, నర్సింహులు, మల్లేష్, ప్రవీణ్, వెంకటేష్ పాల్గొన్నారు.

మక్తల్: దాదాన్‌పల్లిలో సోమవారం ఉర్సు సందర్భంగా రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు కొండయ్య కబడ్డీ పోటీలను ప్రారంభించారు. సర్పంచ్ లక్ష్మి , మండల అధ్యక్షుడు లక్ష్మణ్ పాల్గొన్నారు.

మద్దూరు: కొత్తపల్లి మండలంలోని తిమ్మారెడ్డిపల్లిలో మద్దూరు పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. కోస్గి సీఐ జనార్ధన్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తూ యువతకు చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమన్నారు. ఎస్ఐ సతీష్ పాల్గొన్నారు.



తిమ్మారెడ్డిపల్లిలో..

ధన్వాడ: ఎంపీడీఓ సద్గుణ సోమవారం మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో ఉన్న బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న క్రీడా ప్రాంగణంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ చిట్టెం దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో క్రీడా పోటీలను నిర్వహించారు. ఆయా పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు.

ధన్వాడ: మండలంలోని కస్తుర్బా గాంధీ పాఠశాలలో సోమవారం నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించారు. యువకేంద్రం సభ్యులు కోటనాయక్, ప్రిన్సిపల్ గంగమ్మ, రాజ్యలక్ష్మి, సరాఫ్‌శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.